# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 218 | సోమవారం 04-08 -2025 | పేజీలు : 12 | వెల-3


## బాపట్ల జిల్లాలో ఘోరం.. క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు మృతి



బాపట్ల జిల్లాలో ఘోరం.. క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు మృతి

బాపట్ల జిల్లా బల్లికురవలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్రానైట్ క్వారీలో బండరాళ్లు మీద పడడంతో ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పదహారు మంది కార్మికులు క్వారీలో పని చేస్తుండగా అకస్మాత్తుగా బండరాళ్లు కిందపడ్డాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు.

దీంతో ఆరుగురు కార్మికులు రాళ్ల కింద పడి నలిగిపోయారని వివరించారు. చనిపోయిన వారంతా ఒడిశాకు చెందిన వారని అధికారులు వివరించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## పేదల కడుప్పు నింపేందుకే సన్న బియ్యం

- బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదు
- రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పేదల కడుపు నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో రేషన్‌కార్డుల పంపిణీని ఆదివారం నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు నాసిరకం దొడ్డు బియ్యం పంపిణీ చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ వ్యవస్థలో విప్లవత్మకమైన, చరిత్రత్మాకమైన మార్పును తీసుకువచ్చిందనిరు. గతంలో పంపిణీ చేసిన దొడ్డురకం బియ్యం తిరిగి ఫౌల్ట్రీ ఫాములు, రైస్ మిల్లులకు తరలిపోయేదన్నారు. గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని, పాత రేషన్‌కార్డుల్లో సభ్యులను నమోదు చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదనంగా 8.64లక్షల కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేసిందన్నారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2.81కోట్ల మందికి నాసిరకం దొడ్డు బియ్యం ఇస్తుంటే ప్రస్తుతం 3.17 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. తెలంగాణలోని 84 శాతం మందికి ఉచితంగా నాణ్యమైన సన్నబియ్యం అందజేస్తున్నామన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో 55 వేల రేషన్ కార్డులు ఉంటే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కొత్తగా 5,992 రేషన్‌కార్డులు పంపిణీ చేశామని తెలిపారు.



## తాగుడు కూతలు





లిక్కర్ స్కామ్ నిందితులకు రోతపత్రిక వత్తాసు
వాస్తవాలు దాచి వక్రీకరణ
సిట్‌పైనే బురదజల్లే యత్నం
వెంకటేశ్ నాయుడు రియల్టరట
ఆ డబ్బు వ్యాపార లావాదేవీలదని అడ్డగోలుగా సమర్ధన
5 కోట్లను 35 కోట్లుగా 'సొంత లెక్క'
ఒంగోలు ఎంపీ స్థానానికి వెంకటేశ్ వేసిన
నామినేషన్‌లో ఏడాది సంపాదన 4.95 లక్షలే
మరి కోట్లలో డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో?
ఇంకా ఖరీదైన కార్లు, చార్టర్డ్ ఫ్లైట్లలో షికార్లు
2000 నోట్ల చలామణిపైనా అబద్ధాలు
సిట్ దర్యాప్తుకు వక్రభాష్యం

## ఆపరేషన్ సిందూర్‌తో సత్తా చాటిన భారత్




దేశీయంగానే డ్రోన్లు, క్షిపణుల అభివృద్ధి
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
ఆపరేషన్ సిందూర్‌లో భాగస్వామ్యమైన
రక్షణ రంగ శాస్త్రవేత్తలకు సత్కారం

ఆపరేషన్ సిందూర్‌తో భారతదేశ శక్తి, సామర్థ్యాలు ప్రపంచానికి మరోమారు తెలిశాయని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. స్వదేశీ క్షిపణులు, డ్రోన్లు, శక్తిమంతమైన ఎలక్ట్రానిక్ వారోఫేర్, శత్రుదుర్భేద్యమైన రక్షణ వ్యవస్థ వినియోగంతో భారత్ తన శక్తి, స్థాయిని చాటిందన్నారు. భారత్ ఆర్థికంగా కుదేలైన దేశమని ప్రచారం చేస్తున్న వారికీ భారత్ సత్తా అతి త్వరలోనే అర్థమవుతుందని అమెరికా అధ్యక్షుడిపై ధ్వజమెత్తారు. హైదరా బాద్‌లో ఆదివారం జరిగిన 'ఆపరేషన్ సిందూర్‌లో భాగస్వామ్యం వహించిన సైనికులకు, శాస్త్రవేత్తలకు

## మల్లికార్జుని సేవలో హైకోర్టు సీజే



శ్రీశైలం మల్లికార్జున, భ్రమరాంబ అమ్మవార్లను ఆదివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

: శ్రీశైలం మల్లికార్జున, భ్రమరాంబ అమ్మవార్లను ఆదివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు పూర?కుంభ స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రధాన ఆలయంలోని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందరరేగా ఆలయ ఈఓ శ్రీనివాసరావు, అర్చకులు ఆలయ జ్ఞాపికతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎన్నికల సంఘం పిలుపు... ఢిల్లీకి కేటీఆర్ బృందం



ఆగస్టు 5న ఈసీఐ సమావేశానికి హాజరుకానున్న బీఆర్ఎస్
కేటీఆర్ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లనున్న ప్రతినిధి బృందం
ఎన్నికల సంస్కరణలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై చర్చ
బీఆర్ఎస్ పెండింగ్ వినతులపైనా చర్చించే అవకాశం
ఓటర్ల జాబితా సవరణ వివాదం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత

# తాగుడు కూతలు

జగన్ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంలో ఎన్నో సంచలన ఆధారాలు బయటపడ్డాయి. ముడుపులు దాచిన డెన్‌లు, నోట్ల కట్టలు లెక్కిస్తున్న వీడియోలతో పాటు ఫామ్‌హౌస్‌లో దాచిన 11 కోట్ల నగదు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణలో వెలుగు చూశాయి. అయితే.. లిక్కర్ స్కామ్ నిందితులు చాలా నిజాయితీపరులంటూ జగన్ రోతపత్రిక అడ్డగోలుగా సమర్థిస్తోంది. జగన్ పార్టీ నేతలను కాపాడేందుకు సిట్‌పైనే బురదజల్లుతోంది. కళ్లముందు కనిపించే నిజాలను కక్షసాధింపు చర్యలుగా చూపించడానికి నానా తిప్పలు పడుతోంది. సిట్, గిట్టని మీడియాపై విషం చిమ్ముతోంది. లిక్కర్ స్కామ్‌ను రాజకీయకుట్రగా చూపడానికి జనాల కళ్లకూ గంతలు కట్టేందుకు అసత్యాలు అచ్చేస్తోంది. తాజాగా సిట్ వెలికితీసిన ఐదు కోట్ల ముడుపుల సొమ్ము 'వీడియోలో ఉన్నది మా వాడే కానీ, ఆ సొమ్ము మద్యం సొమ్ము కాదు' అని జగన్ పత్రిక పెద్ద కథనం వండింది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరుడు వెంకటేశ్ నాయుడు రియల్టర్ అని, ఆ వీడియోలో ఉన్న రూ.35 కోట్లు (జగన్ పత్రిక లెక్క) అతడి వ్యాపార లావాదేవీలవని కవరింగ్ మొదలుపెట్టింది. నిందితులను సమర్థించే ప్రయత్నంలో నిజాలకు పాతరేసి, అబద్ధాలు రాస్తూ, వాస్తవాలను వక్రీకరించింది.

**చెవిరెడ్డితో అనుబంధం** నంద్యాలలో పుట్టి, హైదరాబాద్‌లో పెరుగుతూ చదువుకున్న వెంకటేశ్ నాయుడుకు వైసీపీ నేత చెవిరెడ్డితో విడదీయరాని అనుబంధం ఉంది. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా వైసీపీ తరఫున చెవిరెడ్డి పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సహకరించడం కోసమేమో కానీ.. ఒంగోలు లోక్‌స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి వెంకటేశ్ నామినేషన్ వేశాడు. అతడి నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఈసీకి సమర్పించిన అఫిడవిట్‌లో అతని ఏడాది సంపాదన రూ.4.95 లక్షలుగా పేర్కొన్నాడు. అయితే జగన్ పత్రిక ఈ విషయం దాచిపెట్టింది. అతడో పెద్ద రియల్టర్ అంటూ రాసింది. వ్యాపార లావాదేవీల్లో భాగమైన నగదు (35 కోట్లు)ను మద్యం కేసుకు సిట్ ముడిపెడుతోందని రాసుకొచ్చింది. ఏడాది సంపాదన రూ.4.95 లక్షలు ఉన్న వ్యక్తికి రూ.35 కోట్ల నగదు ఎలా వచ్చిందో మాత్రం రాయలేదు. జగన్ పత్రిక చెప్పినట్టు ఈ డబ్బు అతడిదే అయితే ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చి మోసం చేశాడా?

**'2000 నోటు' కథ ఇదీ** సిట్ వెలికితీసిన రూ.5 కోట్ల నగదుతో వెంకటేశ్ ఉన్న వీడియోలో నోట్ల కట్టల గుట్టలు ఉన్నాయి. పైభాగంలో రూ.2,000 నోట్ల కట్ట ఉంది. ఆ మొత్తాన్ని అతను రూ.5 లక్షలని చెప్పాడు. మొత్తం రూ.5 కోట్లలో రూ.5 లక్షల నగదు మాత్రమే 2 వేల నోట్లు. మిగతావి రూ.500, రూ.100 నోట్లు ఉన్నట్టు కనిపిస్తోంది. కానీ జగన్ పత్రిక మాత్రం ఆ నోట్ల గుట్టలన్నీ 2 వేల నోట్లనే అర్థం వచ్చేలా రాసింది. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే రూ.2,000 నోటు చలామణిలోనే లేదంటూ అడ్డగోలు వాదన అందుకుంది. చలామణి లేని నోట్లను ఎన్నికల సమయంలో ఎలా పంపిణీ చేస్తారంటూ మభ్య పెట్టేందుకు యత్నించింది. కానీ అదే జగన్ పత్రికలో ఇంకా రూ.6017 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు తిరిగి రాలేదని ఆర్‌బీఐ ప్రకటించిందని శనివారం వార్త ప్రచురించింది. 2023 మే 19 నాటికి మార్కెట్లో చలామణిలో ఉన్న రూ.2,000 నోట్లలో 98.31 శాతం వెనక్కి వచ్చాయని తెలిపింది. ఎవరి దగ్గరైనా 2000 నోట్లు ఉంటే మార్చుకోవచ్చని తెలిపింది. ఇక ఆర్‌బీఐ ప్రకటించిన రూ.6,017 కోట్ల విలువైన రూ.2 వేల నోట్లలో కొన్ని మాత్రమే మద్యం ముడుపుల వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు అన్ని వీడియోలు బయటకు రాలేదు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్ల నుంచి రిట్రీవ్ అయిన ఒకట్రెండు వీడియోల్లోనే నోట్ల కట్టలు కనిపిస్తున్నాయి. మరి మద్యం ముడుపులు దాచిన మిగతా డెన్‌లలో ఏ స్థాయిలో 2000 నోట్లు ఉన్నాయో?

**సిట్‌పై నిందలు** వెంకటేశ్ అరెస్టు అప్పుడు, రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించని నోట్ల కట్టల వీడియో హఠాత్తుగా ఇప్పుడు బయటకు రావడం అనుమానాస్పదంగా ఉందంటూ జగన్ పత్రిక రాసుకొచ్చింది. ఏ స్కాములోనైనా నిందితుడి అరెస్టు, రిమాండ్, విచారణ తర్వాతే అసలు విషయాలు బయటకొస్తాయి. రిమాండ్ రిపోర్టులో ఆ వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువుల గురించి కూడా రాస్తారు. అందులో మొబైల్ ఫోన్ కూడా ఉంటుంది. నిందితులు ఫోన్లలో డిలీట్ చేసిన డేటాను దర్యాప్తు అధికారులు రికవరీ చేయాల్సి ఉంటుంది. ఫోరెన్సిక్ ల్యాబ్‌కు మొబైల్‌ను పంపి నిపుణులతో రిట్రీవ్ చేయించాలి. దానికి సమయం పడుతుంది. వెంకటేశ్ విషయంలో జరిగింది ఇదే. దీనిపై రోతపత్రిక వక్రీకరణ చేసింది. అరెస్టు, రిమాండ్ రిపోర్టులో రాసినవే ఫైనల్ అనే అర్థం వచ్చేలా ఒక దుష్ప్రచారాన్ని జనాల్లోకి తీసుకెళ్తోంది. హైదరాబాద్ శివారులో ఫామ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్ల విషయం కోర్టు పరిధిలో ఉంది. వాదనలు జరుగుతున్నాయి. తప్పుచేసిన వారు చేశానని ఒప్పుకోరు. రాజకీయ కక్షసాధింపులంటూ కోర్టుకెక్కి కొంత హడావుడి చేస్తారు. రాజ్ కసిరెడ్డి అదే చేస్తున్నాడు. మొదట రూ.11 కోట్ల నగదు, తర్వాత రూ.5 కోట్ల నోట్ల కట్టలున్న వీడియోలు బయటపడడం లిక్కర్ మాఫియాకు ఊపిరాడడం లేదు. అవన్నీ అబద్ధాలంటూ, కోర్టు వ్యాఖ్యానాలు వారికి అనుకూలంగా ఉన్నాయంటూ జగన్ పత్రికలో అడ్డగోలుగా రాస్తున్నారు. ఆ వీడియో సిట్, గిట్టని మీడియా సృష్టి అంటూ నిస్సిగ్గుగా ప్రచారం చేస్తోంది.

# ఎన్నికల సంఘం పిలుపు... ఢిల్లీకి కేటీఆర్ బృందం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీ పర్యటనకు సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఏర్పాటు చేసిన కీలక సమావేశంలో పాల్గొనేందుకు ఈ బృందం ఢిల్లీకి వెళ్లనుంది. రాజకీయ పార్టీలతో ఈసీఐ నిర్వహించనున్న ఈ భేటీ ఆగస్టు 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో జరగనుంది. ఈ సమావేశానికి హాజరుకావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం కార్యదర్శి అశ్వనీ కుమార్ మోహల్ అధికారికంగా లేఖ పంపారు. తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కూడా బీఆర్ఎస్ అధ్యక్షుడికి సమాచారం అందించారు. కేటీఆర్ నాయకత్వంలోని ఈ బృందంలో పార్టీ సీనియర్ నేతలు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండనున్నారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేత కేఆర్ సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎన్నికల సంస్కరణలు, వివిధ పార్టీలు సమర్పించిన వినతులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) వంటి కీలక అంశాలపై చర్చ జరగనుంది. బీఆర్ఎస్ పార్టీ గతంలో ఇచ్చిన వినతులు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ముఖ్యంగా బిహార్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ఎస్ఐఆర్) డ్రైవ్‌పై వివాదం నడుస్తున్న తరుణంలో ఈ భేటీ జరగడం గమనార్హం. ఇదే అంశంపై కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు పార్లమెంటు ఉభయ సభలను స్తంభింపజేస్తూ, చర్చకు పట్టుబడుతున్నాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ వ్యవహారంపై ఆగస్టు 5న బెంగళూరులో నిరసన చేపట్టనున్నారు. ఈ రాజకీయ పరిణామాల మధ్య బీఆర్ఎస్ బృందం ఈసీఐ సమావేశానికి హాజరుకావడం ఆసక్తికరంగా మారింది.

# శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగనుంది..



**వెలుగోడు, ఆగస్టు 3 పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా వెలుగోడు మండలం వెలుగోడు గ్రామంలో నెలువైన ప్రముఖ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పునః ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబోతోంది.

ఈ పునః ప్రతిష్టకు ప్రధాన అతిథిగా పెనుగొండ క్షేత్రపీఠాధిపతి పరమ పూజ శ్రీ శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) విచ్చేస్తూ, ఆధ్యాత్మిక ప్రవచనములతో కార్యక్రమానికి పవిత్రత చేకూర్చనున్నారు. ఈ మహోత్సవం ఈ నెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరగనుంది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లాలం సుధాకర్ మాట్లాడుతూ, ఆలయ పునః ప్రతిష‘ గొప్ప పూజా కార్యక్రమాలతో సమర్పణలతో జరిగ చూస్తోంది అని, అందరూ పాల్గొని విజయవంతంగా నిర్వహించాలని ఆశాభావాలు తెలిపారు. ముఖ్యంగా, 1981లో కీర్తిశేషులైన లాలం రామసుబ్బయ్య గారి కృషితో ఆలయ స్థలం కేటాయించబడిన నేపథ్యంలో, అనేక కుటుంబాల మద్దతుతో ఈ పునః నిర్మాణం పూర్తవ్వడం గర్వకరం అని చెప్పారు. అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి ఇచ్చిన ఉత్సవ విగ్రహాలు గురించి కూడా ఆయన వివరించారు.

పునః ప్రతిష్టలో జరగనున్న ముఖ్య కార్యక్రమాలు: 4వ తేదీ సోమవారం: గణపతి పూజ, కంకధారణ, గోపూజ, పట్టణ దేవతామూర్తుల గ్రామోత్సవం, కోలాట కార్యక్రమం, సాయంత్రం మంగళహారతి, ప్రసాద వితరణ 5వ తేదీ మంగళవారం: చండీ హోమం, నివేదన, మంగళహారతి, ప్రసాద వితరణ, సాయంకాలం సామూహిక కుంకుమ మార్చన కార్యక్రమం 6వ తేదీ బుధవారం: ప్రాత్ణపూజలు, క్షీరతర్పణాలు, యంత్రాభిషేకాలు, శిఖరకలశ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణప్రతిషా‘పన, బలిదానం, పూరా?హుతి, కలశ ఉద్వాసన, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ మధ్యాహ్నం: వాసవి కమిటీ ఆధ్వర్యంలో వాసవి రైస్మిల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహణ. పట్టణ ప్రజలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనమని ఊహించారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 400 మంది ఆర్యవైశ్య మహిళలకు ఒడి బియ్యం పంపిణీ అవుతుంది. ఇది మహిళా మండలి అధ్యక్షురాలు లాలం మాధవి మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ పుణ్యక్షేత్ర కార్యములో గ్రామ నివాసులు, భక్తులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు లక్షలాది ఆశావాదులు ఒకటై పాల్గొనుటతో, సందడి, ఆనందం మధ్య సాగనున్న ఈ పునః ప్రతిష్ట మహోత్సవం సంపూర? విజయం సాధించాలి అని అందరూ కోరుకుంటున్నారు. సంప్రదాయ ఆచారాలు భక్తితో పూజించబడతాయి, జనసమూహ సార్వత్రిక భాగస్వామ్యం మిక్కిలి ఆనందకరం.





# పహల్గామ్ దాడి తర్వాత 21 మంది ఉగ్రవాదులు ఖతం..



**న్యూఢిల్లీ చీఫ్ బ్యూరో ఆగస్టు 3 పల్లె వెలుగు** ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదుల్ని వేటాడి హతమారుస్తున్నారు. భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీసులు, బీఎస్ఎఫ్ జాయింట్ ఆపరేషన్లలో విజయాలు సాధిస్తున్నారు. విదేశీ, స్థానిక ఉగ్రవాదులపై విరుచుకుపడుతున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇప్పటి వరకు ఆరు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 21 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదుల్లో 12 మంది పాకిస్తాన్ పౌరులు కాగా, 9 మంది స్థానిక వాసులు.

**ఆపరేషన్ అఖల్:** ఆపరేషన్ అఖల్ కోడ్‌నేమ్‌తో రెండు రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. మరణించిన ఉగ్రవాదుల్లో జాకీర్ అహ్మద్ గని, ఆదిల్ రెహమాన్ డెంటు, హారిస్ దార్ ఉన్నారు.

**ఎన్‌కౌంటర్ 1:** సాంభా సెక్టార్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్ ఉగ్రవాదులు ఏడుగురిని బీఎస్ఎఫ్ దళాలు హతమార్చాయి. వీరంతా పాక్ జాతీయులే.

**ఎన్‌కౌంటర్ 2:** షోఫియాన్ కెల్లార్ అటవీ ప్రాంతంలో ముగ్గురు కీలక లష్కరే ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ఉన్న ఉగ్రవాదులు

1. షాహిద్ కుట్టే %--% షోపియన్‌లోని చోటిపోరా హీర్‌పోరా నివాసి. మార్చి 8, 2023న ఎల్ఇటిలో చేరిన కేటగిరీ–ఎ ఉగ్రవాది. ఇద్దరు జర్మన్ పర్యాటకులు, స్థానిక డ్రైవర్‌ను గాయపరిచిన షోపియన్‌లోని 2024 రిసార్ట్ కాల్పుల కేసులో కుట్టే నిందితుడు. 2024లో హెరాపోరాలో బిజెపి సర్పంచ్ హత్య. ఈ ఫిబ్రవరిలో కుల్గాంలో టెరిటోరియల్ ఆర్మీ జవాను హత్యలో కూడా అతను నిందితుడు. 2. అద్నాన్ షఫీ దార్ %--% షోపియన్‌లోని వందునా మెల్హోరా నివాసి. అక్టోబర్ 18, 2024న ఎల్ఇటిలో చేరాడు. కేటగిరీ–సి ఉగ్రవాది. వలస కార్మికుడి హత్యకు అతను బాధ్యత వహించాడు. 3. అమీర్ బషీర్‌షోపియన్ నుండి. లష్కరేతోయిబా విభాగమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ) సభ్యుడు. కేటగిరీ– ఉగ్రవాది. పహల్గామ్ దాడికి బాధ్యత వహించింది.

**ఎన్‌కౌంటర్ 3:** త్రాల్‌లో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్ మాడ్యుల్ కు చెందిన ముగ్గురు టెర్రరిస్టులు హతమయ్యారు. ఉగ్రవాదులు వీరే..

1. ఆసిఫ్ అహ్మద్ షేక్ %--% అవంతిపోరా జిల్లా కమాండర్. కేటగిరీ–%జ%. ఏప్రిల్ 18, 2022 నుండి క్రియాశీలకంగా ఉన్నారు. 2. అమీర్ నజీర్ వాని %--% ఏప్రిల్ 26, 2024 నుండి క్రియాశీలకంగా ఉన్నారు. కేటగిరీ–%జ% ఉగ్రవాది 3. యావర్ అహ్మద్ భట్ %--% ఆగస్టు 26, 2024 నుండి క్రియాశీలకంగా ఉన్నారు. కేటగిరీ–%జ% ఉగ్రవాది.

**ఎన్‌కౌంటర్ 4:ఆపరేషన్ మహాదేవ్** ఆపరేషన్ మహాదేవ్‌లో భాగంగా జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ముల్నార్ గ్రామంలో ముగ్గురు లష్కరే ఉగ్రవాదులు హతం చేశారు. సులైమాన్, ఆఫ్ఘన్, జిబ్రాన్‌లు పహల్గామ్ మారణహోమానికి పాల్పడిన వ్యక్తులే అని అధికారులు ధ్రువీకరించారు.

**ఎన్కౌంటర్ 5: పూంచ్ ఆపరేషన్ శివశక్తి** ఈ ఆపరేషన్‌లో ఇద్దరు పాకిస్తానీ లష్కరే ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టుపెట్టాయి...

# 12, 13 తేదీల్లో రాష్ట్రవ్యాప్త ధర్నా

ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన సెటిల్‌మెంట్ బకాయిల సమస్యలతో పాటు ఆర్టీసీ ఆస్తులను కాపాడాలని కోరుతూ ఈనెల 12, 13 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనిట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయూఏ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీవీ రమణారెడ్డి, వై.శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో కోట్లాది రూపాయల విలువచేసే ఆర్టీసీ స్థలాన్ని ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

పాత రేషన్‌కార్డుల్లో 13,220 మందిని చేర్చామన్నారు.

**లక్ష కోట్లు రైతులకు ఇచ్చాం..**

**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

పేదలు, బడుగు బలహీన వర్గాలు, రైతాంగ సంక్షేమ కోసం కోసం లక్ష కోట్లు వెచ్చించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

**పేదల సంక్షేమమే ధ్యేయం**

**– ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ** పేదల సంక్షేమమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎంత కష్టమైనా ఇచ్చిన హామీల మేరకు పథకాలను కొనసాగిస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సివిల్ సప్లయిస్ కమిషనర్ చౌహాన్, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో రమేష్‌బాబు, తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష?ప్రసాద్, వెలిచాల రాజేందర్‌రావు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి పాల్గొన్నారు.

**సహకార సంఘ భవనం ప్రారంభం** మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి సహకార సంఘం నూతన భవనాన్ని ఆదివారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అంతకు ముంబ్యాంకు, సింగిల్ విండో వ్యవస్థాపక అధ్యక్షులు అనభేరి వెంకటరమణరావు విగ్రహన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, సింగిల్ విండో అధ్యక్షులు అనభేరి రాధాకిషన్‌రావు. ఏఎంసీ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

**బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం** రామడుగు: ఏపీ ప్రభుత్వం గోదావరి నదిపై చట్ట వ్యతిరేకంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఆదివారం రామడుగు మండలంలోని షానగర్‌లో రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తోందన్నారు. మిగులు జలాలపై తెలంగాణ రాష్ట్రానికి ఉన్న వాటా ముందుగా తేలాలని అన్నారు. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని మంత్రి విమర్శించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో సత్తా చాటిన భారత్

వందనం' అనే కార్యక్రమంలో వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అఖిల భారత శైక్షిక్ మహాసంఘ(ఏబీఆర్ఎస్ఎమ్), వాయిస్ ఆఫ్ హైదరాబాదీ అకడమిషియన్స్ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆపరేషన్ సిందూర్‌లో ప్రత్యక్ష, పరోక్ష పాత్ర పోషించిన రక్షణశాస్త్రవేత్తలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యుద్ధక్షేత్రంలో హీరోలు సైనికులైతే, శక్తిమంతమైన యుద్ధ వ్యవస్థలను అభివృద్ధి చేసి సైనికులకందించిన శాస్త్రవేత్తల పాత్ర కీలకమని ప్రశంసించారు. స్వాతంత్ర్య భారత్.. దేశ ప్రయోజనాలకు అనుగుణంగా వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని, ఈ విషయంలో ఇతరుల జోక్యానికి చోటు లేదన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇతివృత్తంగా మల్లేపల్లి మోహన్ స్వరపరిచిన శౌర్యగీతాన్ని ఆవిష్కరించిన వెంకయ్య.. గీత రచయిత అగరం వసంత్, ఆంగ్ల అనువాదకుడు వంగీపురం శ్రీనివాసాచార్యను అభినందించారు.

**శాస్త్రవేత్తలకు సన్మానం** డీఆర్‌డీవో మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ ఉమ్మాలనేని రాజాబాబు, నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజరీ బోర్డు సభ్యుడు డాక్టర్ జి. సతీషరెడ్డి, తెలంగాణ, ఏపీ సబ్‌ఏరియా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, సెంటర్ ఫర్ హైఎనర్జీ సిస్టమ్స్ డైరెక్టర్ జగన్నాథ నాయక్, ఆకాశ్ మిస్సైల్ ప్రోగ్రాం మాజీ ప్రాజెక్టు డైరెక్టర్ చంద్రమౌళి, ఆకాశ్ ప్రాజెక్టు డైరెక్టర్ అజిత్ బి చౌదరి, అస్త్ర మిస్సైల్ సిస్టమ్ మాజీ ప్రాజెక్టు డైరెక్టర్ పాట్రిక్ డిసిల్వా, అస్త్ర ఫ్రైమ్ ప్రాజెక్టు డైరెక్టర్ నరేంద్ర కాలె, అనంత్ టెక్నాలజీస్ సీఎండీ పావులూరి సుబ్బారావును సన్మానించారు. కాగా, స్వదేశీ ఆయుధాలను విస్తృతంగా వాడిన తొలి యుద్ధంగా ఆపరేషన్ సిందూర్ నిలుస్తుందని డీఆర్‌డీవో మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ ఉమ్మాలనేని రాజాబాబు అన్నారు. సతీష్ రెడ్డి మార్గదర్శకత్వంలో యాంటీ డ్రోన్ టెక్నాలజీని అభివృద్ధి చేశామని సెంటర్ ఫర్ హైఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ డైరెక్టర్ జగన్నాథ నాయక్ తెలిపారు. ఇక, ఎంతోమంది సమ్మిళిత కృషితో అభివృద్ధి చేసిన ఆకాశ్ క్షిపణిలో మొదటి స్వదేశీ సెన్సార్‌ను జగన్నాథ్ నాయక్ అమర్చారని, ఆ సెన్సార్ వల్లే నేడు ఆకాశ్ శక్తిమంతంగా పని చేస్తోందని ఆకాశ్ ప్రాజెక్టు డైరెక్టర్ అజిత్ బి చౌదరి పేర్కొన్నారు.



# 'క్రెడాయ్' సామాజిక బాధ్యత అభినందనీయం





## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
## గడియారం ఆసుపత్రి నిర్వహణ క్రెడాయ్‌కి అప్పగింత
## ఎంవోయూపై కమిషనర్, క్రెడాయ్ ప్రతినిధుల సంతకాలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** .ప్రముఖ రియల్ ఎస్టేట్ రంగ సంస్థ కానొఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) సామాజిక బాధ్యతగా చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కొనియాడారు. ఆదివారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో పాతబస్తీలోని గడియారం ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలను క్రెడాయ్ సంస్థకు బదలాయింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేశారు. కమిషనర్, క్రెడాయ్ సంస్థ జిల్లా చైర్మన్ గోరంట్ల రమణ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పాతబస్తీలో దశాబ్దాల చరిత్ర కలిగిన గడియారం ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు స్వఛ్ఛందంగా, సామాజిక బాధ్యతగా క్రెడాయ్ సంస్థ ముందుకొచ్చిందన్నారు. రాబోయే పదేళ్ళ పాటు నిర్వహణ బాధ్యతలను అప్పగించామని, శనివారం ఈ తీర్మానానికి పాలకవర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ పరిణామం వల్ల గడియారం ఆసుపత్రి సమీప ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, గడియారం ఆసుపత్రి అభివృద్ధి కోసం క్రెడాయ్ సంస్థకు కార్పొరేషన్ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. క్రెడాయ్ సంస్థ జిల్లా చైర్మన్ గోరంట్ల రమణ మాట్లాడుతూ.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సూచనల మేరకే గడియారం ఆసుపత్రిని పదేళ్ల పాటు దత్తత తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలుత రూ.20 లక్షలతో ఆధునికీకరణ పనులు చేపడతామని, మంత్రి, అధికారుల సహకారంతో ఆసుపత్రిలో వైద్య సిబ్బంది పెంపునకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే ఆసుపత్రి ఆధునికీకరణ పనులకు ప్రణాళికలు రూపొందించామని, త్వరలో పనులను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ క్రిష?లత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ మంజూర్ బాష, క్రెడాయ్ సంస్థ సభ్యులు జి.సాయిరాం రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, గోవర్ధన్, ప్రకాష్, రంగనాథ్ రెడ్డి, డాక్టర్ గోపికృష?, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం సంఘటనపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి చింతలయ్య



**నంద్యాల ఆగస్ట్ 02 . పల్లె వెలుగు** చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగిన దాడిని నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి చింతలయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పంలోనే ఈ స్థాయిలో దాడులు జరగటం అంటే, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంతపాతాళానికి కిందపడిపోయిందో నిదర్శనంగా నిలుస్తుంది" అని అన్నారు. కారులో ఎంపీటీసీ అభ్యర్థిని తీసుకెళ్తున్న సమయంలో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పోటు భాస్కర్‌పై టిడిపి అనుచరులు దాడి చేసిన ఘటన దుర్మార్గమైనదని ఆయన పేర్కొన్నారు. ఈ దాడి వెనుక అధికార పార్టీ నాయకులు ఇలా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు.చింతలయ్య ఎన్నికల కమిషన్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఇవేం సాధారణ ఘటనలు కావు. అధికార పార్టీ తరఫున మద్దతుదారులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, ఈ దాడుల్లో పాల్గొన్న వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అన్నారు.తదుపరి చర్యగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీ ఉద్యమాలు చేపడుతుందని, ఈ విధమైన అక్రమాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దూరం లేదని హెచ్చరించారు.

# రేపు నగరపాలకలో 'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణ




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు %ష్ట్రజూం://వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# కరువు సీమకు సాగు, తాగు నీరు ఇచ్చి ప్రజల జీవితాలలో వెలుగు నింపాలి.

## సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి.

**పల్లె వెలుగు నంద్యాల.** కరువు సీమకు సాగు, త్రాగు నీరిచ్చి ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికై నాలుగు దశాబ్దాల కిందట మొదలైన తెలుగుగంగ, గాలేరు - నగరి, హంద్రీ - నీవా ప్రాజెక్టులు నేటికీ పూర్తి కాకపోవడం, పంట కాలువలు లేకపోవడం వలన రాయలసీమ ప్రాజెక్టుల కింద వున్న లక్షలాది ఎకరాలకు నేటికీ సాగునీరు అందకపోవడంలో వున్న వైఫల్యాలను, వాస్తవ పరిస్థితి ప్రపంచానికి తెలుపడానికై " ఆలోచనపరుల వేదిక " నాయకులు విశ్రాంత ఐపియస్ అధికారి ఏ.బి. వెంకటేశ్వరరావు నేతృత్వంలో రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవానీప్రసాద్, సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ, సామాజికవేత్త జొన్నలగడ్డ రామారావు , రాయలసీమ ప్రాజెక్టుల సందర్శనకు వస్తున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రకటించారు. ఆదివారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర, శ్రీశైలం ప్రాజెక్టులకు సాధారణంగా కంటే నెలరోజుల ముందే వరదలు వచ్చినప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయకుండా, తుంగభద్ర డ్యాంకు వచ్చిన వరదలను తుంగభద్ర నదికి, శ్రీశైలం ప్రాజెక్టులకు వరదలు వచ్చిన నీటిని విద్యుత్ ఉత్పత్తి పేరుతో నాగార్జునసాగర్కు తరలిస్తుండటంతో ఈ నేపథ్యంలో నీటిని తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు (హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి), కేసి కెనాల్ (కే సి కెనాల్) నీటిని విడుదల చేయాలని, పోతిరెడ్డిపాడు ద్వారా గాలేరునగరి, ఎస్ ఆర్ బి సి, తెలుగు గంగ ప్రాజెక్టులకు నీటి విడుదల చేయాలని కోరారు. మల్యాల ద్వారా హంద్రీనీవాకు నీటిని విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి, వివిధ ప్రజా సంఘాలు మరియు సి పి ఐ పార్టీతో కలసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించింది. దీనికి స్పందించి నీటి విడుదలను తక్షణమే చేపట్టిన పాలకులు పూర్తిస్థాయిలో రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయని పరిస్థితి నేటికీ కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి నుండి 44 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుని పోవడానికి అవసరమైన శ్రీశైలం కుడి ప్రధాన కాలువ, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నిర్మాణం జరిగినప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు కేవలం 12 నుండి 15 వేల వేల క్యూసెక్కుల నీటిని కూడా రాయలసీమ పొందడం లేదని, అయితే పోతిరెడ్డిపాడు నుండి విడుదల చేస్తున్న 35000 వేల క్యూసెక్కులలో 20 వేల క్యూసెక్కుల నీరు కుందూ నది ద్వారా నెల్లూరు వైపు సముద్రాన్ని చేరడానికి ఉరకలు వేస్తున్నాయని అన్నారు. వాస్తవ పరిస్థితి ఈ విధంగా ఉంటే పాలకులు మా గొప్పతనంతోనే ఒక నెలరోజుల ముందే నీటిని విడుదల చేసాం. రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తున్నాం అనే ప్రకటన ఆరాటం ఒకవైపు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా లక్ష క్యూసెక్కుల నీటిని రాయలసీమకు తరలిస్తూ శ్రీశైలం రిజర్వాయర్ అంతా ఖాళీ చేస్తున్నారన్న తెలంగాణ నుండి అవాస్తవ ప్రకటనలతో రాయలసీమను దోషిగా చూపుతూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతి కనికరించి కృషా? తుంగభద్ర జలాలు రాయలసీమ ముంగిట చేరినా రాయలసీమ హక్కును నీటిని పొందలేకపోతోంది. ఈ నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు అందించడానికి అవసరమైన డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం మాటలతో కాలం వెళ్లబోస్తోంది. అటు తెలంగాణలో నీళ్ల చుట్టూ భావోద్వేగాలు రెచ్చగొట్టి రాజకీయ భవిష్యత్తు కోసం రాజకీయ పార్టీలు తహతలాడుతున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వాస్తవ పరిస్థితులు ఏమిటో తెలుసుకొని, ప్రాజెక్టుల నిర్వహణ, నిర్మాణం ప్రజల సంక్షేమం కోసమే చేపట్టేలాగా పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా ఆగస్టు 5 , 6 వ తేదీలలో ముచ్చుమర్రి, మల్యాల ఎత్తిపోతల పథకాలను, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, వెలుగోడు రిజర్వాయర్, గోరకల్లు, అలగనూరు, సుంకేసుల బ్యారేజ్ ల సందర్శన కార్యక్రమం, ఆరవ తేదీ మూడు గంటలకు ఎస్ టి యు భవన్ కర్నూలు లో పత్రిక విలేకరుల సమావేశాన్ని "ఆలోచనపరుల వేదిక" ఏర్పాటు చేసిందని తెలిపారు.విశ్రాంత ఐపీఎస్ ఉన్నతాధికారి ఏ బి వెంకటేశ్వరరావు, రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవాని ప్రసాద్, సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ, సామాజికవేత్త జొన్నలగడ్డ రామారావు, సిపిఐ నాయకులు రామచంద్రయ్య తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు, రాజకీయాలకు అతీతంగా వ్యక్తులు పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ, అలాగే పాత్రికేయ మిత్రులు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొనవలసినదిగా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, నిట్టూరు సుధాకర్ రావు, న్యాయవాది అసదుల్లా, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, రాఘవేంద్ర గౌడ్, మహమ్మద్ పర్వేజ్, పట్నం రాముడు, జానో జాగో నాయకులు మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.



# నేడు మండలానికి 200 టన్నుల యూరియా

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 3 :** బండి ఆత్మకూరు మండలానికి సోమవారం 200 టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉంది. నంద్యాల జిల్లాకు 3500 టన్నుల యూరియా కేటాయింపు లో భాగంగా మండలానికి 4400 బస్తా ల యూరియా మంజూరు అవుతుందన్నట్లుగా తెలుస్తోంది. అయితే కడమల కాలంలో గ్రామంలో ఎరువుల పంపిణీ విషయంలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం ఇష్టం వచ్చినట్లుగా అధికార పార్టీ వాళ్లకే ఎరువులు పంపిణీ చేశారని రైతుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నియమ నిబంధనల ప్రకారమే రైతులకు ఎరువులను పంపిణీ చేశామని అధికారులు పేర్కొంటున్నారు. ఒక్కొక్క రైతుకు రెండు బస్తాలు చొప్పున యూరియా పంపిణీ చేశామని సాయంత్రం నాటికి మరో 50 మంది రైతులకు యూరియా పంపిణీ చేయాల్సి ఉందని పేర్కొంటున్నారు. కర్మ కాలవ గ్రామానికి ప్రక్కన ఉన్న వెంగళ్రెడ్డిపేట రైతులకు కూడా 200 బస్తాలు పంపిణీ చేయాల్సి ఉన్న కారణంగా, కడమల కాలువ గ్రామంలో పంపిణీ నిలిపివేయాల్సి వచ్చిందని యూరియా వచ్చేనా వెంటనే పంపిణీ చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# డాక్టరేట్ అవార్డు అందుకున్న త్రీటౌన్ సీఐ శేషయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టి.ఎం రమేష్ మాదిగ





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూల్ పట్టణం నందు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐగా శేషయ్య బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తూ అసాంఘిక శక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ వెనకబడిన బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి ఆర్థిక స్తోమత లేని యువతకు ప్రోత్సాహాన్ని ఇచ్చి చేయూతనందించి స్కూల్లో చేర్పించి విద్యను అందించడం గౌరవించదగ్గ విషయం. అలాగే తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను వారి సంరక్షణ చూసుకుంటూ స్కూళ్లలో చేర్పించి వారికి కావాల్సినటువంటి ఆర్థిక విధానాలను భరోసా కల్పిస్తూ విద్యను అందించారు ఆయన చేస్తున్న స్వఛ్ఛంద సేవలుకు గుర్తింపుగా డాక్టరేట్ అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నవారు ప్రతి ఒక్కరు స్వఛ్ఛంద సేవలు చేపడితే ప్రజాస్వామ్యంలో అసమానతలు తొలగిపోయి సమానత్వంగా ప్రజలు అభివృద్ధి చెందుతారు అని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ తెలపడమైనది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూల్ సిటీ ప్రెసిడెంట్ గోవిందు మాదిగ కర్నూల్ పట్టణ కార్యదర్శి లక్ష్మన్న మాదిగ మద్దిలేటి మాదిగ మహిళా సంఘాల నాయకులు కళావతి మాదిగ తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి






## రాత్రి వేళల్లో ప్రధాన రహదారులపై స్వచ్ఛత పనులు
## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రధాన రహదారులపై రాత్రివేళల్లో స్వఛతే పనులను ప్రారంభించామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. ఆదివారం ఆయన పూల బజార్, పాత ఈద్గా, బళ్లారి చౌరస్తా తదితర ప్రాంతాల్లో రాత్రిపూట జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పగటిపూట ప్రధాన రహదారులపై పారిశుద్ధ్య పనులను నిర్వహించడానికి ట్రాఫిక్ ఆటంకం కలుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు రాత్రి వేళలో ప్రధాన రహదారులపై స్వఛతే పనులు ప్రారంభించామన్నారు. సుమారు 100 మంది పారిశుద్ధ్య సిబ్బంది, ప్రత్యేక వాహనాలతో ఆదివారం నుండి పనులు ప్రారంభించామన్నారు. రహదారులను శుభ్రం చేసే 3 స్లీపింగ్ యంత్ర వాహనాలను సైతం వినియోగిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు మునిస్వామి, జిలాని, వలి, పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన మహిళ మృతి

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 3:** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన ఎల్లమ్మ(60) అనే మహిళ ఆదివారం మృతి చెందిందని ఎస్సై జగన్మోహన్ తెలిపారు. జూలై నెల 31వ తేదీన ఎల్లమ్మ ఆమె కొడుకు వెంకటస్వామి ఇద్దరు కలిసి పోలానికి వెళ్ళగా అక్కడ ఎల్లమ్మకు పాము కరిచిందని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

# ఆగస్టు 5న అఖిల భారత రజక సంఘం సింహగర్జన



**గోస్పాడు ఆగస్టు (పల్లెవెలుగు ):-** గోస్పాడు మండల పరిధిలోని యాలూరు గ్రామంలో రజక సంఘం సుబ్రహ్మణ్యం విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 5న అఖిలభారత సింహ గర్జన యాలూరు కేసీ కెనాల్ శివాలయం నందు రాష్ట్రవ్యాప్త రజక సంఘం సింహగర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ రజక హాజరవుతున్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి రజకులందరూ కూడా భారీ ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమం ఉదయం 8:30 నుండి 1:00 వరకు ఉంటుందని వారు తెలిపారు.ఆగస్టు 5న అఖిల భారత రజక సంఘం సింహగర్జన

## ఖాజీపేట సెక్షన్ లో 9 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం
## ఒక స్మగ్లర్ అరెస్టు
## అక్రమ రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనం

**కడప చీఫ్ బ్యూరో ఆగస్టు 3పల్లె వెలుగు** కడప జిల్లా ఖాజీపేట సమీపంలో ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను అరెస్టు చేయడంతో పాటు, అతని వద్ద నుంచి 9ఎర్రచందనం దుంగలు, స్మగ్లింగ్ కు ఉపయోగించిన కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఎస్ ఐ మురళీధర్ రెడ్డి టీమ్ స్థానిక ఎఫ్బీఓ లింగా నాయక్ తో కలసి శనివారం రాత్రి నుంచి ఖాజీపేట పరిధిలో కూంబింగ్ చేపట్టారు. పత్తూరు సమాధులు చేరుకునే సరికి ఒక కారులో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు.

వారిని చుట్టుముట్టే సమయానికి వారు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.

# స్వచ్ఛ- భారత్, స్వచ్ -ఆంధ్ర, స్వచ్-ఆదోని.



**సుల్తానాపురం గ్రామంన్ని దత్తత తీసుకున్న గుడిసె ఆది కృష్ణమ్మ.**
**గ్రామ అభివృద్దె ధ్యేయంగా పనిచేయాలని పిలుపు.**
**గుడిసె ఆది కృష్ణమ్మ. సేవ సైన్యం ఆధ్వర్యంలో సుల్తానాపురం గ్రామం లో**

## స్వచ్ఛభారత్.

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 3** ఈరోజు ఆదోని నియోజకవర్గం పరిసర ప్రాంతాలు దత్తత తీసుకున్న గ్రామ అభివ ృద్ధి బాటలో సుల్తానాపురం గ్రామంలో స్వఛభారత్ స్వఛో ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మరియు ఆదోని మాజీ టిడిపి ఇన్చార్జి గుడిసె ఆది క ృష?మ్మ పాల్గొనడం జరిగింది.దత్తత తీసుకున్న గ్రామంలో అభివ ృద్ధి ముఖ్య లక్ష్యంగా స్వఛభారత్ కార్యక్రమంలో పాల్గొని కాలనీ వాసులతో కలిసి పర్యటించి ప్రజలకు స్వఛభారత్ గురించి అవగాహన కల్పించడంలో ఎంతో శ్రమించి స్వఛభారత్ కార్యక్రమాన్ని ప్రజలలో మార్పు రావాలని ముఖ్య ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని గ్రామంలో చేయడం జరిగింది. ప్రజలు యొక్క సమస్యలను తెలుసుకొని డ్రైనేజీ మరియు రోడ్లు త్రాగునీటి సమస్య అన్నిటిని ప్రమాద ృష్టికి తీసుకొని వచ్చి అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను పరిష్కరించడంలో మేము ప్రోత్సహిస్తాం.ఈ కార్యక్రమంలో గుడిసె క ృష?మ్మ సేవా సైన్యం టీం, టిడిపి నాయకులు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, ఎక్స్ ఎంపీపీ మురళి, కమిటీ మాజీ సర్పంచ్ మాధవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్, మండిగిరి బాబురావు, అలసంద గుత్త రాజశేఖర్, మహదేవ్, రాఘవరెడ్డి, భరత్, వీరేష్, నాగరాజ్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, దేవేంద్ర, కుప్పగల్ హనుమంతు, ఆంజనేయులు, రామాంజనేయులు, శ్రీరాములు, అబ్దుల్, విజయ్, చిట్టి, వెంకట్, నారాయణ, పురుషోత్తం, బ్రహ్మయ్య, తిక్కస్వామి, గనేకల్ బంగారు బాబు, సవరయ్య, ఎల్లప్ప, మల్లయ్య, చిన్న లక్ష్మయ్య, తిమ్మప్ప, సుల్తాన్ పురం సుధాకర్, భాష, గ్రామ యూత్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమానికి వైసీపీ పిలుపు...

**- ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహణ...**
**- తారాపురం , రంగాపురం, చిన్నకడబూరు గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడి...**






**పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 03 :-** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండల పరిధిలో సోమవారం ఉదయం 7గంటల నుండి తారాపురం గ్రామంలో వెలసిన శ్రీ తారాపురం గిడ్డ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటనలో మండల వైసీపీ నేతలు వెల్లడించారు. తారాపురం, రంగాపురం, చిన్నకడబూరు గ్రామాలలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారు తెలుపుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలే కాకుండా, అనేక ఆచరణకు సాధ్యం కానీ హామీలు ప్రకటించి పూర్తి హామీలు అమలు చేయడం లేదని రీకాల్ చంద్రబాబు అనే మేనిఫెస్టోని ప్రజల ఫోన్లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కూటమి మేనిఫెస్టోని ప్రజలకు గుర్తుచేయడానికే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కావున మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ లు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు , జగన్ అభిమానులు , బాలనాగి రెడ్డి అభిమానులు మరియు వైయస్సార్సీపి కార్యకర్తలు, గ్రామకమిటీ మెంబర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా వారు కోరారు...

## శ్రావణమాసంలో పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**దొర్నిపాడు ఆగస్టు 3 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నే గ్రామంలో వెలిసిన అమ్మలగన్న అమ్మ మూల పెద్దమ్మ దేవతకు ప్రతి ఆది మంగళవారాలలో అమ్మవారికి పూజలు నిర్వహించడం అన వాయితి అయితే శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మహిళలు పెద్ద సంఖ్యలో చేరి అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రావణమాసం సందరరేగా అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో స్నానాలుఆచరించి పండ్లు,పూలు, ఆకులు ,వక్కలు కుంకుమ ,పసుపు, గాజులు సమర్పించి అమ్మవారికి ముక్కులు తీర్చుకున్నారు ఈ సందరరేగా పూజారి మధు మాట్లాడుతూ అమ్మ వారుమా గ్రామంలో కొలువుతీరినప్పటినుండి పండగ పర్వదినాలలోనే కాకుండా ఆది మంగళవారం లో కూడా అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడానికి వివిధ ప్రాంతాలు నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతారని ఆయన తెలిపారు శ్రావణమాసంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసినట్లు ఆయన తెలిపారు

# లిక్కర్ స్కాం వంద శాతం జరిగింది.

**సింగపూర్ ప్రభుత్వంతో ఏపీ ప్రభుత్వం సత్సంబంధాలు బలపడ్డాయి..**
**సింగపూర్ పెట్టుబడిదారులు ఏపీ కి రావడానికి ముందుకు వస్తున్నారు**
**పది లక్షల కోట్ల పెట్టుబడులు రాష్టానికి రావడానికి అంగీకారం**
**చంద్రబాబు లాంటి విజనరీ లీడర్ తోనే ఏపీ లో అబివృద్ధి సాధ్యం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో లిక్కర్ స్కాం 100 శాతం జరిగిందన్న అంశం సిట్ విచారణలో తేలుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం కర్నూల్ లో పరిణయ హాల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత విచారణ బట్టి చూస్తే లిక్కర్ స్కాన్ జరిగిందన్నది జగమెరిగిన సత్యం అన్నారు. అందుకు ఉదాహరణ లిక్కర్ షాపుల్లో నగదు తీసుకోకపోవడం కూడా ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. టెక్నాలజీ అభివ ృద్ధి జరిగి ప్రతి ఒక్కరూ యూపీఐ, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులు చేస్తున్నారు.. కానీ గత వైసిపి ప్రభుత్వం లో వైన్ షాపుల్లో క్యాష్ ఇస్తేనే మద్యం పాలసీ పెట్టీ దోపిడి చేశారన్నారు. ఈ అంశంపై వైసిపి వాళ్ళు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ఇప్పటికే సిట్ అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతుందన్నారు.. ఢిల్లీ మద్యం కుంభకోణం నుంచి ఇది ఉండే అవకాశం ఉందన్నారు. ఇందులో వాస్తవాలు బయటపడగానేసీరియస్ యాక్షన్ ఉంటుందన్నారు. .ఈరోజు కాకపోయినా రెపో ఎల్లుండో నిందితులకు శిక్ష తప్పదన్న అభిప్రాయము మంత్రి వ్యక్తం చేశారు.

ఈ లిక్కర్ స్కాం లో ఎవరూ తప్పించుకోలేరు. గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితనే లిక్కర్ స్కాం ఆరోపణలతో లోపలికి వెళ్లి వచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

**సింగపూర్ నుంచి భారీగా పెట్టుబడులు** గత వైసీపీ ప్రభుత్వం నిర్వాకంతో రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా పోయాయి.ఏపీ లో పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడేలా చేశారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ముఖ్యంగా సింగపూర్ ప్రభుత్వంను గత వైసిపి వాళ్లు భయభ్రాంతులకు గురి చేశారన్నారు. సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ వాళ్లను అక్కడి ప్రభుత్వంను ఒప్పించి ఏపీపై మళ్ళీ నమ్మకం కల్పించేలా చేశారన్నారు. ఫలితంగా సింగపూర్ పర్యటన సక్సెస్ అయ్యిందన్నారు.సింగపూర్ ప్రభుత్వంలో ఏపీ ప్రభుత్వం సత్సంబంధాలు బలపడ్డాయి..సింగపూర్ పెట్టుబడిదారులు ఏపీ కి రావడానికి ముందుకు వస్తున్నారు. ఫలితంగా ఏపీకిపది లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడానికి అంగీకారం కుదిరిందన్నారు.అవి ఆచరణలో పెట్టే దిశగా మా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.చంద్రబాబు లాంటి విజనరీ లీడర్ తోనే ఏపీ లో అబివ ృద్ధి సాధ్యం అయిందన్నారు. ప్రస్తుతంరాష్ట్రంలో ప్రతిపక్షం అనేది లేదని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సింగపూర్ పర్యటనపై సాక్షి పేపర్,ఆ చానల్ వాళ్ళు నెగిటివ్ ప్రచారం చేస్తున్నారు.ఆ పేపర్ ను, ఆ చానల్ ను ప్రజలు చూసి నమ్మే పరిస్థితి లేదన్నారు.సొంత తల్లికి వచ్చే ఇంటి బాడుగను కూడా జగన్ తీసుకుంటున్నాడు.జూబ్లీహిల్స్ లోని వైఎస్ ఇల్లు అద్దెకు ఇచ్చారు..ఆ బాడుగ 20 లక్షలు విజయమ్మకు రావాలి .ఆ డబ్బు కూడా జగన్ తీసుకుంటున్నాడంటే ఎంత దుర్మార్గం అయిందో గ్రహించి వచ్చున్నారు.ఈ విషయంపై షర్మిల భర్త అనిల్ చెప్పి బాధ



పడ్డారన్నారు.పదిలక్షల కోట్ల పెట్టుబడుల వల్ల.. రాష్ట్రంలో రాబోయే నాలుగేళ్లలో 8 నుంచి 9 లక్షల ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందన్నారు.కర్నూలు కి ఇప్పటికే పది వేల కోట్ల పెట్టుబడులు తేవడం జరిగిందన్నారు.అనంతపురం కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ కు ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు.సింగపూర్ పర్యటన ఒప్పందాల్లో కొన్ని ఓర్వకల్లు కి వచ్చే అవకాశం లేకపోలేదన్నారు.ఒక్కసారి ప్రజలు కూడా ఆలోచించాలి..చంద్రబాబు రెండో సారి సీఎం అవ్వగలిగాకే హైదరాబాద్ కి హైటెక్ సిటీ,అవుట్ రింగ్ రోడ్డు వచ్చింది.. హైదరాబాద్ లా ఏపీ అభివ ృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయకత్వం కొనసాగాలని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముందు చూపు కలిగిన వ్యక్తి అన్నారు. అందుకే రాష్ట్రంలో పరిశ్రమలతో పాటు, పెట్టుబడులు సాధించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఆయన ప్రయత్నాలు ఇప్పటికే ఫలించాయి అన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. నారా లోకేష్ మంచి విజన్ లీడర్ గా పేర్కొన్నారు

## కొట్టుకుపోతున్న శవాన్ని పట్టుకోలేని పరిస్థితి



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 3**: కళ్ళ ముందరే శవం కొట్టుకొని పోతూ ఉన్న పట్టుకోలేని పరిస్థితి. ఏమి చేయాలో పాలు పోవడం లేదు. ఇలాంటి పరిస్థితులలో అటు బంధువులు ఇది పోలీసులు దిక్కుతోచని పరిస్థితిలో ఉండిపోతున్నారు. బండి ఆత్మకూరు దర్గా వద్ద ఆటో కడుక్కోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వలి అనే ఆటో డ్రైవరు కుందూ నదిలో పడి రెండు రోజుల క్రితం చనిపోవడం జరిగింది. శవం ఆచూకీ కోసం పోలీసులు బంధువులు గజఈతగాళ్లు సైతం శనివారం పొద్దుపోయేంతవరకు గాలింపు చర్యలు చేపట్టారు. శవం కళ్ళ ముందు కొట్టుకొని పోతున్న పట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. శనివారం రాత్రి డ్రోన్లతో సైతం గాలింపు చర్యలు చేపట్టిన శవం ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులు బంధువులు రాత్రి వెనుతిరిగి వచ్చారు. తిరిగి ఆదివారం ఉదయం భీమవరం,బొమ్మల సత్రం, నందమూరి నగర్, పరిసర ప్రాంతాల్లో రెండున్నర గంటలపాటు డ్రోన్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇరువురు పోలీసులను కోయిలకుంట్ల ప్రాంతానికి పంపించారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఉయ్యాలవాడ వద్ద శవం కొట్టుకుపోతున్నట్లు కనిపించినప్పటికీ కుందూ నది ఉధ ృతంగా ప్రవహిస్తూ ఉండటంతో శవాన్ని ఆపలేకపోయారు. తిరిగి క ృషా?పురం ఓడినూరు పెద్దముడియం పాలమూరు ప్రాంతాల్లో సైతం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. అందరూ ఆ ప్రాంతాల నుండి తిరిగి వెనుతిరిగి రావాల్సి వచ్చింది. సోమవారం నాడు కూడా పోలీసులు గాలింపులు చేపట్టే అవకాశం ఉంది.

# ప్రభుత్వ జారిచేసిన ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం






**- పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు ప్రవేశ్నించరాదన్న కూటమి ప్రభుత్వం...**
**- ప్రభుత్వ ఇచ్చిన ఉత్తర్వులను దగ్ధం చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు...**
**- ప్రభుత్వం ఇచ్చిన ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలు తప్పవని విద్యార్థి సంఘాలు హెచ్చరిక...**
**- పెద్దకడబూరులోని సిపిఐ కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తం చేసిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు...**

**పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 03 :-** విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం శుక్రవారం రోజున విడుదల చేసిన ఉత్తర్వులపై అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ) మండల నాయకులు పత్రిక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు... ఆదివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎస్. షేక్షావలి మరియు ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాల పోరాటం రాజకీయ లబ్ది కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల హక్కుల కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం విడుదల చేసిన ఈ ఉత్తర్వుల పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్యల ఉందని వారు ఆరోపించారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులవేనని ఇందులో శ్రీచైతన్య, నారాయణ, భాష్యం లాంటి పాఠశాలలలో ఫీజులు దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్ముకోవడానికి, విద్యను వ్యాపారం చేసుకోవడానికి మేలుచేకూర్చే విదంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను విడుదల చేయడం జరిగిందన్నారు.

విద్యార్థులకు న్యాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, వారి హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తాయని అన్నారు. కానీ ప్రభుత్వం విడుదల చేసిన ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తున్నామన్నారు. ఈ నిర?యం ప్రభుత్వ నియంత ృత్వ ధోరణికి ప్రతిబింబిస్తుందని, ఇది విద్యార్థుల అభివ ృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలను అణచివేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్యమయ్యే ప్రకారం లేవన్నారు. అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్నీతికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ ఇచ్చిన ఉత్తర్వులను అగ్ని మంటల్లో వేసి దగ్ధం చేశారు. తక్షణమే ఇలాంటి ఉత్తర్వులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపడతామని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహబూబ్, అల్లబకష్, మహబూబ్, దాదాపీర్, వలి మరియు ఏఐవైఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు రెడ్డి జాఫర్ పటేల్, మండల సహాయ కార్యదర్శి ఎస్.అల్లాబకాష్, తదితరులు పాల్గొన్నారు...

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 3**నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని,నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



# నల్లమల్ల అడవిలో వన్య ప్రాణుల వేటగాళ్ల హల్చల్..





**వణ్య ప్రాణుల వేటే లక్ష్యంగా వలలు..**

**ధనార్జనే ధేయం.. వన్యప్రాణుల రక్షణ మాయం..**

**మహానంది, పల్లె వెలుగు** నంద్యాల డివిజన్లోని నల్లమల అడవిలో జీవించే వన్య ప్రాణులకు రక్షణ కరువైంది. ప్రతినిత్యం వన్యప్రాణుల రక్షణ పేరుతో టోల్గేట్ల రూపంలో లక్షల రూపాయలు గడిస్తున్న అటవీ శాఖ అధికారులు నల్లమల అటవీ రక్షణను గాలికి వదిలేశారు. మహానంది సమీపంలోని నల్లమల అడవి ప్రాంతంలోని పలు బీట్లలో వన్యప్రాణుల వేటగాళ్లు హల్చల్ స ృష్టిస్తున్నారు. ఒక బీటుకు ముగ్గురు నలుగురు అధికారులు ఉన్న వన్య ప్రాణుల రక్షణ మాత్రం కరువైందని అనడంలో అతిశయోక్తి లేదు. ప్రతినిత్యం వన్యప్రాణులను వేటాడుతూ, వేటగాళ్లు మాంసలను గ్రామాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే వన్య ప్రాణుల వేటలో అడవి శాఖ అధికారుల హస్తం ఉన్నట్టు ప్రజలు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. అంత లేనిది యదేఛగా అడవి ప్రాంతంలో ఉచ్చులను వేస్తూ వన్య ప్రాణులను వేటాడుతుంటే, అటవీ అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిలువుటద్దంగా మారింది అనడంలో ఈ వలలే ప్రధాన కారణం. ప్రత్యేకించి క ృష?నంది నుంచి వెళ్లే ప్రేమ బిట్ లో అత్యధికంగా వన్య ప్రాణుల వేట కొనసాగుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇందుకు నిదర్శనం ప్రేమ బిట్ కు అందుబాటులో ఉన్న పలు గ్రామాల్లో వన్యప్రాణుల మాంసాలు విక్రయిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. రహదారులు వేసిన ప్రభుత్వం సైతం టోల్గేట్ల రూపంలో నామమాత్రంగా వసూలు చేస్తుంటే అడవుల సంరక్షణ వన్య ప్రాణుల సంరక్షణ అంటూ అటవీ అధికారులు చిన్న అడవి ఉంటే టోల్ గేట్లు పెట్టి లక్షలు గడిస్తున్నారు. మరి వన్య ప్రాణుల రక్షణకు వాటి నిధులు ఏమాత్రం ఎక్కడ వాడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ఈ నిధులను అడివి సంరక్షణకు వాడుతున్నారా లేక అధికారుల జేబులోకి వెళ్తున్నాయా అని కూడా ఎక్కడ పొక్కడం లేదు. ఏ నిధికి చేస్తున్నారో కూడా తెలియడం లేదు. ఎన్నడూ లేనిది ఇటీవల కాలంలో మొదలుపెట్టి ప్రతినిత్యం లక్షలు వసూలు చేస్తున్నారు. మరి అడవులలో జీవించే వన్యప్రాణుల రక్షణకు తీసుకోవలసిన చర్యలను గాలికి వదిలేశారు. గతంలో సాసర్ ఫీట్లని, ఇంకుడు గుంతలని, రకాల నీటి కుంటలను ఏర్పాటు చేస్తూ వన్య ప్రాణులు నీటిని తాగేందుకు అడవి మధ్యలోనే ఏర్పాటు చేసేవారు. ఇన్ని లక్షలు గడుస్తున్న ఎక్కడ కూడా ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలు లేవు. మరి ఈ నిధులను ఏం చేస్తున్నట్లు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా వన్యప్రాణాల సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మిగనూరు బిజెపి నాయకులు ప్రధానమంత్రికి పాలాభిషేకం






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 3** ఎమ్మిగనూరు నియోజకవర్గం మాచాని సోమప్ప సర్కిల్ లో, ఎమ్మిగనూరు బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కిసాన్ పథకం 20 విడత కింద (%ూవీ -ఎఱఖఅ%) రూ.. 20,500 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 9.70 లక్షల మందికి అర్హత కలిగిన రైతులకు ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాలో వేశారు రాష్ట్రంలో సుమారుగా 48 లక్షల మందికికూటమి ప్రభుత్వంలో రైతుల ఖాతాల్లోకి 7000 రూ.జమ చేశారు. ఇది రైతు ప్రభుత్వం అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏమి కావాలి. వారు మాట్లాడారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కౌన్సిలర్ దయాసాగర్ , సీనియర్ నాయకులు లలిత్ జైన్ , ఎమ్మిగనూరు నియొజకవర్గ బిజెపి నాయకులు దేశాయ్ గురు రాజ్ , కన్వీనర్ తొగట నరసింహులు , సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బివిన్ ఈరన్న , జగ్గాపురం చిన్న ఈరన్న , పోనకల దీన్నే వెంకటేశు, , గణేష్ సిల్క్ వీరేష్ , ఎమ్మినూరు మండల అధ్యక్షులు పార్లపల్లి వెంకటేష్, బి ఎల్ నారాయణ, చేనేత శివ, బండ రవి, రామ్ చరణ్, పద్మావతి, మల్లికార్జున చారి, యు బి రాజేష్ ,ఈరన్న గౌడ్, గవ్వల నారాయణ కనకే వీరేష్, సంజీవులు, కాసిం, గాజుల సురేంద్ర, లోకేష్, పాల్గొన్నారు.నందవరం మండలం నుండి మాజీ సర్పంచు రామన్న గౌడు , వాల్మికి నాయకులు తోట పాండు, బిజెపి నాయకులు గువ్వల నారాయణ, ఎస్సీ కాలనీ నాయకులు కె శివ, ముస్లిం మైనారిటీ నాయకులు సుభాన్ మరియు అబ్దుల్, షబ్బిర్, చాకలి హనుమన్న, చాకలి వీరేశ, తలమారి నాగరాజు, చాకలి పెద్దయ్య, చాకలి ఉరుకుందు, ఆదాము, విక్టర్, పెయింటర్ శ్రీను, సాతర్ల దుబ్బన్న, చాకలి భీమన్న, ఎలియా, మనోహర్, ములికేష్, ప్రతాప్ పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ఆగస్టు 5వ తేదీన రండి "టి" త్రాగుతూ మాట్లాడుకుందాం .






**పల్లె వెలుగు నంద్యాల.** ఉద్యోగుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల ఆగస్టు 5వ తేదీన నంద్యాల జిల్లాలో "రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం" అని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా అధ్యకులు నాగేంద్రప్ప తెలిపారు. స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్య నారాయణ ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలతో పాటు ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలపై ఉద్యోగులతో "టీ" త్రాగుతూ చర్చించడం జరుగుతుందన్నారు. మూడు నెలల కాలంలో వారానికి ఒక సమస్యను లేవనెత్తి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులకు రావలసిన బకాయిలు సుమారు 35 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన బకాయిలు మరియు దాదాపుగా 27 రకాల సమస్యలను 'రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం' అనే కార్యక్రమం ద్వారా రాబోయే మూడు నెలల పాటు జిల్లాలోనీ అన్ని తాలూకా లలో వివిధ శాఖల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు ఎలా తీసుకెళ్లాలో అనే విషయం పై ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులకు సూచించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలపై ఈ చర్చా వేదికల్లో చర్చించి రాష్ట్ర సంఘం ఆదేశాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 5వ తేదీన జరిగే కార్యక్రమంలో ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ సుధాకర్ గారిని సభ్యులు సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ తాలూకా వ్యవసాయ శాఖ ఏ డి ఏ విజయశేఖర్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, జిల్లా కార్యదర్శి తిరుపాలయ్య, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, సహా అధ్యక్షులు శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షులు సునీల్ కుమార్, ఫక్రుద్దీన్, విజయలక్ష్మి, సిటీ అధ్యక్షులు సత్యం, సహా అధ్యక్షులు వెంకట శివన్న కోశాధికారి వెంకట చక్రదర్, ఉపాధ్యక్షులు యేసురత్నం జిల్లా లోని ఆత్మకూరు అధ్యక్షులు మస్తానయ్య, కోశాధికారి వెంకట రమణయ్య, నందికొట్కూరు తాలూకా అధ్యక్షులు నర్సరాజు, కార్యదర్శి భువనేశ్వరి, ఉపాధ్యక్షులు మద్దిలేటి, డోన్ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్, ఆళ్ల గడ్డ తాలూకా కార్యదర్శి హాజరయ్య, సహా అధ్యక్షులు నాగరాజు, బనగానపల్లి తాలూకా కార్యదర్శి చంద్రశేఖర్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# "30 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ భగత్ సింగ్ విద్యామందిర్ పాఠశాల"".

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 3 పల్లె వెలుగు** స్వతంత్ర సమరయోధుడు అమరజీవి శ్రీ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో కీర్తి శేషులు వానమామలై సత్యనారాయణ చారి శ్రీరాంపూర్ ప్రాంతంలో 1983లో సింగరేణి బొగ్గుగని ప్రాంతంలో శ్రీ భగత్ సింగ్ విద్యామందిర్ పాఠశాలను స్థాపించి దాదాపు మూడు దశాబ్దాలు విద్యను అందించి ఎంతోమంది భవిష్యత్తుకు తోడుగా నిలిచారు. ఆదివారం ఆయన జ్ఞాపకార్థం మేడం పద్మజ, వారి కుమారుడు వానమామలై కళాప్రవీణ్, కూతురు వైజయంతి మాల ఆధ్వర్యంలో శ్రీరాంపూర్లోని సంత నుండి విద్యా మందిర్ పాఠశాల వరకు విద్యార్థుల సమక్షంలో ర్యాలీని నిర్వహించారు. సింగరేణి ప్రాంతంలోని ప్రజల పిల్లలకు విద్యను అందించి, వారి భవిష్యత్తు కోసం, అశేష సేవలను అందించిన పెద్ద సార్ తో విద్యార్థులకు ఉన్న అనుబంధాలకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విజేందర్ రెడ్డి,బి. శ్రీనివాస్,ఎం. రాజేంద్రపాణి, డి.రమేష్, కేదారి,బాలాజీ పాల్గొన్నారు.




## నంద్యాల డయాసీస్ బిషప్ గా రెవ రెండ్ కామనూరి సంతోష్ ప్రసన్న రావ్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల అధ్యక్ష మండల (నంద్యాల డయాసిస్ బిషప్) పీఠాధిపతిగా ఎన్నికైన రెవరెండ్ సంతోషి ప్రసన్న రావు ప్రమాణ స్వీకారోత్సవ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 5వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు నంద్యాల డయాసిస్ సెక్రటరీ స్టాన్లీ విలియమ్స్ తెలిపారు.గత ఏడాదిలో నంద్యాల అధ్యక్ష మండలపు పీఠాధిపతి ఎంపికకు జరిగిన ఎన్నికల్లో అర్హత సాధించిన రెవరెండ్ సంతోష్ ప్రసన్న రావును చెన్నైలోని సినాడ్ అధికారులు ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా పీఠాధిపతి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నామని , ఊరేగింపు , బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనాడు మోడరేటర్ రూబెన్ మార్క్ తండ్రిగారు , జనరల్ సెక్రెటరీ ఫెర్నాండేజ్ తదితర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే నంద్యాల డయాసిస్ లోని గురువులు, సంఘస్తులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన బుట్టా శివ నీలకంఠ



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 3** ఆదోని పట్టణంలోని విమల రిజెన్సీ వేదికగా ఎమ్మిగనూరు పట్టణం,శిల్ప ఎస్టేట్ నివాసి కే.సుబ్బారెడ్డి కుమారుడు కే.వంశీధర్ రెడ్డి రిసెప్షన్ వేడుక లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి,సుస్థిరమైన దాంపత్య జీవితం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి కాంత్ రెడ్డి ,రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగితి విరుపాక్షి రెడ్డి,రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా అధికార ప్రతినిధి కే.సునీల్ కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము రాజశేఖర్,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,పట్టణ యూత్ అధ్యక్షుడు బోయ రాజు,అనీఫ్, సోషల్ మీడియా విభాగం నుంచి రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో వైస్ ఛాన్సలర్ పూజలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో రాయలసీమ యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్ ఉడత వేంకట బసవరావు కుటుంబ సమేతంగా ఆదివారం పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ ఏఈవో మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గణితంలో మెలకువలు చాలా అవసరం.

**విజ్ఞాన కేంద్రం రాష్ట్ర నాయకులు లెనిన్ బాబు.**



**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా విజ్ఞాన కేంద్రంలో గణితంలో మెలకువలు నేర్పేందుకు లెనిన్ బాబు విద్యార్థులకు గణితంలో మెలకువలు నేర్చుకుంటే ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తూ నంద్యాల పట్టణంలోని సాయి ఐశ్వర్యం అపార్ట్మెంట్లో నిర్వహించిన విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దాదాపు 50 మందికి పైగా పాల్గొనడం జరిగింది. అనంతరం విజ్ఞాన కేంద్రం రాష్ట్ర నాయకులు గణిత లెక్చరర్ లెనిన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో మెలకువలు తెలియక అనేక ఇబ్బందులు పడి లెక్కలు అంటేనే భయపడే విధంగా దూరంగా వెళ్లిపోవడం జరుగుతుందని, వారి భయాందోళన ద ృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను మనోధైర్యం కల్పించడం కోసం ఈ కార్యక్రమం చెప్పడం జరుగుతుందని అన్నారు . గణితంలో మెలకువలు తెలిస్తే చాలా ఈజీగా గణితాన్ని అర్థం చేసుకోవచ్చని లెక్కలు సులభతరంగా చాలా ఫాస్ట్ గా నేర్చుకోవచ్చని అన్నారు. విద్యార్థులను క్లాస్ రూమ్ లో కూర్చునే సందర్భంలో బాడీ ప్రెజెంట్ గా చేస్తూ మైండ్ ఆబ్సెంట్గా చేయడం జరుగుతుందని అందుకే విద్యార్థులు గణితంలో వెనుకబడుతున్నారని అలాకాకుండా గణితంలో పట్టు సాధించడం కోసం కొన్ని మెలకలు పాటిస్తే సరిపోతుందని, అప్పుడే గణితాన్ని చాలా ఈజీగా అర్థం చేసుకోవచ్చని అన్ని సబ్జెక్టులలో కన్నా గణితమే చాలా ఈజీగా ఉంటుందని చెప్పారు . విద్యార్థులు భయపడకుండా చిన్నచిన్న మెలకువలు నేర్చుకుని గణితంలో పట్టు సాధించి మంచి మార్కులు సాధించడం కోసం ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు . మంచి మార్కుల సాధించాలంటే మెదడుకు పని చెప్పాలని మెదడు వేగవంతంగా పనిచేస్తే ఎలాంటి సబ్జెక్టులలో అయినా రాణించగలరని ముఖ్యంగా గణితంలో చాలా ఈజీగా రాణించే అవకాశం ఉందని అన్నారు . లెక్కలు ఎంతో చాలా ఇబ్బందికరంగా ఉంటాయని భయపడితే చాలా భయాందోళనకు గురిచేసే విధంగా రావు నేను చేయలేను అనే విధంగా తయారు కావాల్సి వస్తుందని, నేను చేయగలను నాకు వస్తాది అనే ద ృఢ సంకల్పంతో చేస్తే కచ్చితంగా గణితం అన్నింటికన్నా చాలా ఈజీగా అర్థమవుతుందని, సమయం కూడా చాలా తక్కువగా అవసరం అవుతుందని కాబట్టి గణితంలో మెలకువలు నేర్చుకుని మంచి మార్కులతో ముందు తరగతులకు వెళ్లాలని సూచించారు . అటువంటి పట్టు సాధించాలంటే విద్యార్థులలో మనోధైర్యం చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నంది విజ్ఞాన కేంద్రం నాయకులు నాగరాజు, లక్ష్మణ్, నరసింహ వీరితో పాటు విద్యార్థులు 50 మంది పాల్గొనడం జరిగింది.

# ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించిన బుట్టా శివ నీలకంఠ





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 3** ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను సందర్శించి అక్కడికి వచ్చిన రైతులతో సమావేశమై వారి సమస్యలను అడిగి రైతుల కష్టాలు,మౌలిక వసతుల లోపాలు,మార్కెట్ యార్డ్‌లో నెలకొన్న వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, "రైతులు దేశానికి వెన్నెముక అని,వారిని గౌరవించడమే మన బాధ్యత" అని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ కు వచ్చిన రైతులకు విశ్రాంతి కోసం నిర్మించబడిన రైతు విశ్రాంతి భవనం అసంపూర్తిగా ఉండటాన్ని గమనించి,తక్షణమే దానిని మరమ్మతులు చేసి పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అని అన్నారు వర్షాకాలంలో రైతులు తమ ధాన్యాన్ని తెచ్చినప్పుడు తడవకుండా ఉండేందుకు తార్పాలు (తాత్కాలిక రక్షణ కప్పులు) మరిన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తడవడం వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అందని కొన్ని లక్షల మంది రైతులకు కూడా వెంటనే ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. "అన్నదాత సుఖీభవ కేవలం పేరుకే కాకుండా, నిజంగా అన్నదాత సుఖంగా ఉండేలా చేయాలి" అని అన్నారు రైతులకు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే భరించాలని, వర్షాలు సరిగా లేక రైతులు అల్లాడుతున్నారని పంటకు సంబంధించిన ఇన్సూరెన్స్ కట్టలేకపోతున్నారని డిమాండ్ చేశారు.రైతుల ఇన్సూరెన్స్ ప్రీమియం మొత్తం ప్రభుత్వమే భరించాలి ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటల సాగు చేయడం కన్నా, పంటల ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టడం పెద్ద భారంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు భరోసా ఇవ్వాల్సింది ప్రభుత్వం. పంటలకు సంబంధించిన ఇన్సూరెన్స్ మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలి,అని డిమాండ్ చేశారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని,అరులైన ప్రతి ఒక్కరికి ప్రతి సంవత్సరం రైతులకి రైతు భరోసా అందించిందని, గిట్టుబాటు ధరలు ఉండేవని, ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించేదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగితి విరుపాక్షి రెడ్డి, రాష్ట్ర చేనేత విభాగం సంయుక్త కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మ రాజశేఖర్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నియోజవర్గ యూత్ అధ్యక్షుడు బోయ రాజు,%ూ=ుఖజ% విభాగం పట్టణ అధ్యక్షులు బోయ శ్రీనివాసులు,18 వ వార్డు ఇన్చార్జి సోమేష్,అనీఫ్,సోషల్ మీడియా రవికుమార్,5 వ వార్డు ఇబ్రహీం పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# హాస్టల్ లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించండి

## ఎమ్మెల్యే వై ,బాలనాగిరెడ్డి ని కలిసిన నియోజకవర్గ పరిధిలోని హాస్టల్ వార్డెన్ లు,,,,,



**మంత్రాలయం పల్లె వెలుగు ఆగస్టు 3** మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని హాస్టల్ల నందు మౌలిక సదుపాయాల కల్పించడం,పారిశుధ్యంపై ద ృష్టి,త్రాగునీటి వసతి వంటి సదుపాయాలను హాస్టల్ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ద ృష్టి సారించాలని ఎమ్మెల్యే వై, బాలనాగి రెడ్డి సూచించారు. ఆదివారం రాంపురంలోని బీమా నిలయం నందు మంత్రాలయం,కోసిగి, పెద్దకడుబూరు హస్టల్ల వార్డెన్లు అజీమ్,గోపాల్, సత్యనారాయణ రాజు లతో ఎమ్మెల్యే వై, బాలనాగిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ,హాస్టల్స్ నందు సమస్యలను మా ద ృష్టికి తీసుకువస్తే,తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్.

## 47 మందికి కౌన్సిలింగ్.

## ఒక్కొక్కరికి 5035/- చొప్పున 2,36,645/- జరిమాన.

## మైనర్లకు వాహనాలు ఇచ్చినా, మైనర్లు వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎఫ్ సి మంద జావళి ఆలోన్స్ ఐపీఎస్ సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలో మైనర్ డ్రైవింగ్ నియంత్రణ చేయాలనే సదుద్దేశంతో నేడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ నందు 47 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడడం జరిగింది. వారిని నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సమావేశపరిచి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడంతోపాటు ఒక్కొక్కరికి 5035/- రూపాయల చొప్పున 2,36,645/- జరిమాన విధించడం జరిగింది. మరల ఇదే విధంగా మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై మరియు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు.

ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కారణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై పూర్తి చర్యలు తీసుకోబడతాయన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు క ృషి చేస్తున్నారు కావున ప్రజలు కూడా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక వరం ఎమ్మెల్యే జీఎస్సార్...



**భూపాలపల్లి ఆగస్టు 03 పల్లె వెలుగు ప్రతినిధి:** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక వరమని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం భూపాలపల్లి ,రేగొండ,చిట్యాల,టేకుమట్ల,మొగుళ్ళపల్లి మండలాల లబ్దిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం భూపాలపల్లి, రేగొండ రైతువేదిక, చిట్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మరియు గణపురం రైతు వేదికలలో సీఎంఆర్ఎఫ్ నిధుల కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను 180 మందికి సుమారు రూ.57,00,000 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజలకు ఒక వరంగా మారింది.అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తోంది.ముఖ్యమంత్రి ఇనుముల రేవంత రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యుడి పక్షాన నిలుస్తోంది. మానవతా ద ృష్టితో ఈ సహాయ నిధులను వేగంగా మంజూరు చేస్తున్న ప్రభుత్వం పట్ల ప్రజలు క ృతజ్ఞతలు తెలుపుతున్నారు''అని అన్నారు.అలాగే,వైద్యంలో ఉన్నత చికిత్స అవసరమైన వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు తాము నిరంతరం క ృషి చేస్తున్నామని, మరిన్ని లబ్ధిదారులు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాలనలో వైద్యాన్ని నిర్లక్ష్యం చేశారు.కానీ ఇప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రులు సందర్శించి ఆసుపత్రిలో సౌకర్యాలు లేవనడం సిగ్గుచేటు అన్నారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివ ృద్ధిని చూసి ఓర్వలేక అసత్యమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా 08 పోలీస్ స్టేషన్ ల పరిధిలలో నేడు (సి ఎస్ ఎం ఒ) కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహణ.

## 80 మోటార్ సైకిళ్లు,05 ఆటోలు 60 క్వార్టర్ బాటిళు ,05 బీరు బాటిళ్లు,10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం.

## నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు.



**పల్లె వెలుగు నంద్యాల.** శాంతిభద్రతల పరిరక్షణ నేర నియంత్రణల కొరకు జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నేటి తెల్లవారుజామున జిల్లా వ్యాప్తంగా 08 పోలీస్ స్టేషన్ల పరిధిలో అనగా గడివేముల, ప్యాపిలి, ఎన్.రాచర్ల డోన్ రూరల్ ,ఆత్మకూరు టౌన్,నందికొట్కూరు టౌన్,ఆత్మకూరు రూరల్ ,నందికొట్కూరు రూరల్ మొదలగు పోలీస్ స్టేషన్లలో ఆయా ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది సహాయంతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు.**

1.ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగల్ రెడ్డి నగర్ నందు ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 26 మోటార్ సైకిల్లు 12 క్వాటర్ బాటిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

2.ఆత్మకూరు రూరల్ సర్కిల్ పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాల గ్రామం నందు ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు పాములపాడు ఎస్ఐ సురేష్ సహకారంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 09 మోటార్ సైకిల్లు,12 క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

3.నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం బ్రాహ్మణకొట్కూరు సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బొల్లవరం గ్రామం నందు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు రికార్డులు లేని 12 బైక్‌లు,30 క్వార్టర్ బాటిళ్లు, 05 బీర్లు స్వాధీనం చేసుకున్నారు.

4.నందికొట్కూరు టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో షికారిపేట నందు కాటన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 05 ఆటోలు,05 బైకులు 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. 5.నంద్యాల సబ్ డివిజన్ లోని గడివేముల పోలీసు స్టేషన్ పరిదిలోని కొరటమద్ది గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నేడు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 06 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. 6.డోన్ సబ్ డివిజన్ నందు 03 పోలీసు స్టేషన్ ల పరీదులలో అనగా ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగళంపల్లి గ్రామం నందు మరియు ఎన్.రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అలేబాతండా గ్రామం నందు డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తబురుజు గ్రామం నందు వారి వారి ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 20 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది

పై 08 ప్రదేశాలలో సరైన డాక్యుమెంటేషన్ లేని 80 మోటార్ సైకిళ్లు,05 ఆటోలు 60 క్వార్టర్ బాటిళ్లు,05 బీరు బాటిళ్లు,10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ?ంగా తనిఖీ చేయడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించడం జరిగింది. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. "నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అదికారులు తెలిపారు.





# కోటగుల్లలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ దంపతుల పూజలు



**భూపాలపల్లి ఆగస్టు 03 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం ఆదివారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గోశాలలో పనిచేస్తున్న గణేష్ కు మూడు నెలల వేతనం రూ.15 వేలు నవీన్ కుమార్, సుమతి దంపతులు వేలు అందజేశారు.



# పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా

# మెగా డాన్స్ కాంపిటీషన్

## మెగాస్టార్ చిరంజీవి అభిమానులు

కడప చీఫ్ బ్యూరో ఆగస్టు, 3 పల్లె వెలుగు ప్రముఖ సినీ హీరోగా ప్రపంచ వ్యాప్తంగా విశేష ఆదరణ గుర్తింపు పొందిన పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి అభిమానులుగా ఆయన జన్మదిన మాసోత్సవాన్ని పండుగ వాతావరణంలో అఖిల భారత చిరంజీవి యువత కడప జిల్లా అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి అభిమానులు తెలిపారు. చిరంజీవి జన్మదిన మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కడప నగరంలో డ్యాన్స్ కాంపిటిషియన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేన నాయకులు తుంగ రమణయ్య, తెలుగు జర్నలిస్ట్ ఫోరం జిల్లా కన్వీనర్ ప్రముఖ జర్నలిస్ట్ ఉప్పు శ్రీకాంత్, ప్రముఖ డాక్టర్ బోడనపు సౌజన్య, జనసేన సర్పంచ్ కారుమంచి సంయుక్త, ఏపీ హైకోర్టు అడ్వకేట్ మంత్రి కిరణ్ కుమార్, ప్రముఖ సంఘ సేవకులు ఎస్ మహమ్మద్ రఫీ, ప్రముఖ డాన్స్ మాస్టర్ హరి జాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీరంగంలో చిరంజీవికి విశేష గుర్తింపు పొందన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులు మన్ననలు పొందిన ఒకే ఒక్క నటుడు చిరంజీవిగా పేర్కొంటారన్నారు. ఒకవైపు సినిమాల ద్వారా తమ అభిమానులను అలరిస్తూనే మరోవైపు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక నాయకుడు చిరంజీవి అన్నారు.



బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేసిన ఎంతోమందికి ప్రాణదానం చేసిన ఘనత ఒక్క చిరంజీవికే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో ఆయన అందించిన సామాజిక సేవలు మరువలేనివన్నారు. అటువంటి మెగాస్టార్ అభిమానులుగా తామెంతో గర్వపడుతుంటామని తెలిపారు. ఈ క్రమంలో ఆయన జన్మదినం మే 22వ తేది నేపధ్యంలో నెలరోజులపాటు తాము మాసోత్సవాలు నిర్వహిస్తూ రక్తదాన శిబిరాలు, చెట్లునాటడం, చిన్నపిల్లలకు డ్యాన్స్ కాంపీటిషన్, విద్యార్థులకు వివిధ పోటీల నిర్వహణ, అన్నదానం తదితర కార్యక్రమాలునిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ విషయంగా కడపకు చెందిన మెగాస్టార్ అభిమాని రంజిత్‌తోపాటు ఆయన సహచరులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో చిరంజీవి అభిమానులుగా తామంతా ఆయన చూపిన బాటలో పయనించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ నాయక్, చైతన్య, శ్రీకాల ప్రవీణ్ కుమార్, అంజి, శేషు రాయల్, నాగరాజ్, గీతం నవీన్ కుమార్, కోటపాటి వెంకటేష్, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్, గోపాల్, గోగు భరత్, తిరుమల శెట్టి సిద్దు, పసుపులేటి సన్నీ, వెంకటేష్, శీను, తరుణ్, మెగా స్టార్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫలితాల్లో మైలవరం వాసి ఎంపిక...!!



మైలవరం ఆగస్టు 3 పల్లె వెలుగు మండలపరిధి లోని మైలవరం ( భాకరపేట ) కాలనీకి చెందిన చాకలి నరసింహులు పోలీసు కొలువే లక్ష్యంగా శ్రమించాడు. ప్రణాళికతో సాధన చేశాడు.తాజాగా వెలువరించిన ఫలితాల్లో కానిస్టేబుల్ గా ఎంపికయ్యాడు. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు బాల నరసింహులు, చిన్న పక్కిరమ్మ కుటుంబికులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు , నరసింహులు మాట్లాడుతూ ఒక యుద్ధం లో పోరాడి గెలిచినట్టు ఉంది ఆనందం గా ఉంది అని అన్నారు. ఎటువంటి శిక్షణ తీసుకోకుండా ఇంటిలోనే కష్టపడి చదువుకొని మెరుగైన ఫలితాలు సాధించానన్నారు. ఇతను విద్యాభ్యాసం 10 వ తరగతి ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ ( మైలవరం ) ఇంటర్ జూనియర్ కాలేజ్ ( మైలవరం ) కొనసాగించాడు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు ఆగస్టు 3 పల్లె వెలుగు ప్రొద్దుటూరు నియోజకవర్గం చౌడూరు గ్రామం కు చెందిన చెల్లిబోయిన చంద్రశేఖర్ మేనకోడలు నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న లిడా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సుబ్బారావు,వెలవలి నవీన్ కుమార్ రెడ్డి, ,గగ్గుటూరి గౌస్ మొహిద్దిన్ , భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష. కాకర్ల షణ్ముఖ రెడ్డి

## ఖాజీపేట సెక్షన్ లో 9 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం ఒక స్మగ్లర్ అరెస్టు అక్రమ రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనం



కడప చీఫ్ బ్యూరో ఆగస్టు 3 పల్లె వెలుగు కడప జిల్లా ఖాజీపేట సమీపంలో ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను అరెస్టు చేయడంతో పాటు, అతని వద్ద నుంచి 9ఎర్రచందనం దుంగలు, స్మగ్లింగ్ కు ఉపయోగించిన కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఎస్ ఐ మురళీధర్ రెడ్డి టీమ్ స్థానిక ఎఫ్బీఓ లింగా నాయక్ తో కలసి శనివారం రాత్రి నుంచి ఖాజీపేట పరిధిలో కూంబింగ్ చేపట్టారు. పత్తూరు సమాధులు చేరుకునే సరికి ఒక కారులో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టే సమయానికి వారు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతని నుంచి 9ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. అతనిని దుంగలతో పాటు, తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్) నిర్వహణ**
**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**
**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**
**డీఆర్వో విశ్వేశ్వర నాయుడు**

వైయస్సార్ కడప జిల్లా,చీఫ్ బ్యూరో ఆగస్టు 3పల్లె వెలుగు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి లి%వీవవనిశీయిఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారులి. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం: డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.-

## అగ్రిటెక్ వారి న్యూట్రిషన్ అండ్ వాడండ




ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 3 పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని సొగనూరు, వేంకటగిరి గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శశిధర్ జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు %ూవీ% లింగన్న, %యా% సోమన్న, %ఖీూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంస్థలలో రాజకీయాలేంటి? -సిపిఐ.

**మండల సర్వ సభ్య సమావేశలో వినతిపత్రం అందజేత.**
**బేతంచెర్ల కేజీబీవీ హాస్టల్ విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నిరసన.**
**నాలుగు రోజుల క్రితమే విద్యార్థిని చనిపోయిన పట్టించుకోని అధికారులు**
**2/8/2025 శనివారం నాడు ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత**
**కేజీబీవీ, మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో వేల రూపాయలకు సీట్ల అమ్మకం**
**మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల రెకమండేషన్లతో అర్హత కలిగిన విద్యార్థులకు సీట్లు నష్టం**




బేతంచెర్ల ఆగష్టు 03 (పల్లె వెలుగు. స్థానిక బేతంచెర్ల పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మండల కార్యదర్శులు ప్రదీప్, మధు ల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం మాట్లాడుతూ బనగానపల్లె రహదారిలో ఉన్న కేజీబీవీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ గురుకుల పాఠశాలలో నాలుగు రోజుల క్రితమే ఒక విద్యార్థిని లలిత మాధురి 8వ తరగతి చనిపోయిన సంఘటన మరవకముందే మళ్లీ శనివారం సాయంత్రం కేజీబీవీ గురుకుల పాఠశాలకు చెందిన విజయలక్ష్మి 9వ తరగతి, నాగభవాని ఏడవ తరగతి, విద్యార్థులు తీవ్రమైన అస్వస్థతకు గురైతే వారిని పట్టించుకునే నాధుడే లేదని విద్యార్థులు బాగోగులు చూడాల్సిన అధికారులు అందుబాటులో లేక ప్రాణాపాయ స్థితిలో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని స్థానికంగా ఉండవలసిన వార్డెన్, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులను పట్టించుకోకపోవడంతో విద్యార్థుల ప్రాణాలు గాలిలో దీపమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు, అవసర సమయంలో స్థానిక అధికారులకు సమాచారం చేరవేయాలని సీపీఐ నేత భార్గవ్ ఫోన్ చేసినా ఎవరు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాక స్థానిక పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన కేజీబీవీ, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల్లో వేల రూపాయల్లో డబ్బులు తీసుకుని సీట్లను అమ్ముకుంటున్నారని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల రికమండేషన్లతో అర్హత కలిగిన విద్యార్థులకు సీట్లు దొరకడం లేదని విద్యా సంస్థల్లో రాజకీయాలు ఏంటని ప్రశ్నించారు...? గతంలో జిల్లాస్థాయి అధికారులు అందరూ వచ్చి విచారణ చేసిన ఫలితం మాత్రం శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానిక శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి చొరవ తీసుకొని తక్షణమే స్పందించి ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్ళి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని కోరారు స్థానిక కేజీబీవీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిల మరణాలపై తక్షణమే సమగ్రమైన విచారణ జరపాలని బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో ఎంపీపీ జడ్పిటిసి లకు అందజేశారు స్పందించిన వారు మాట్లాడుతూ

సమావేశ అనంతరం పాఠశాలకు వెళ్లి విచారణ చేసి వాస్తవ విషయాలను తెలుసుకొని విద్యార్థినిలకు సరైన వసతులు కల్పించే ప్రాణాపాయం లేకుండా చూస్తామని నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాలు, మదన గోపాల్, భరత్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ఫారుక్, ఖదీర్, బాలు, మారుతి, శివ, మధు, గణేష్, మనోజ్, అస్లాం, పురేంద్ర, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఈశ్వరయ్య కుటుంబానికి అండగా ఉంటాం: భూమా విఖ్యాత్ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 3పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త భూమా కుటుంబ అభిమాని భూపతి ఈశ్వరయ్య అనారోగ్యంతో మ ృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మ ృతదేహం పూలమాలలు వేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతు భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాగాంజనేయులు టిడిపి కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు.

## పొలాన్ని తడిపేందుకు అవస్థలు

మండలంలో చినుకు జాడ లేకపోవడంతో రైతులు పంటలను కాపాడుకు నేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. దేవనకొండ, గద్దెరాళ్ల, కుంకనూరు, ఆలారుదిన్నె, కప్పట్రాళ్ల గ్రామాల రైతులు పంటలను కాపుడుకునేందుకు తిప్పలు పడుతున్నారు.

**పిల్ల కాలువలు లేక అవస్థలు..**హంద్రీనీవా కాలువలో నీరు పారుతున్నా పిల్ల కాలువలు లేకపోవడంతో నీరందడం లేదు. మండ లంలో 50వేల ఎకరాల్లో పొలాలు ఉన్నాయి. అయితే పిల్ల కాలువలు లేకపోవడంతో నీరందడంలేదు.

**ఆయిల్ ఇంజన్లతో నీరు..** పంటలను ఎలాగైనా బతికించుకోవాలన్న ఆశతో రైతులు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీందిస్తున్నారు. దాదాపు మూడు వారాలకుపైగా వర్షం లేకపోవడంతో భూమి ఎండిపోయి కాలువలోని నీటికి పీల్చేస్తోంది. దీంతో ఉన్న కొద్ది నీటినే వాడుకుంటున్నారు. గంటకు లీటర్ డీజిల్ ఖర్చు కాగా, ఇంజన్ బాడుగ రోజుకు రూ.వెయ్యి, ఒక్కో పైపుకు రూ.10 ప్రకారం చెల్లించాలి. రోజుకు 8 గంటలు పంప్ చేసినా, ఎకరాకు మాత్రమే నీరందుతోంది. ఇలా ఎన్ని ఎకరాలు ఉంటే అంత ఖర్చు అవుతోంది. ఈ లెక్కన ఎకరాకు దాదాపు రూ.2వేలు అవుతోంది. అయిదు ఎకరాలు ఉంటే రూ.10వేలు ఖర్చు అవుతోంది. దీతో తమకు గిట్టుబాటు కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పిల్ల కాలువలు ఏర్పాటు చేయాలి.**

పిల్లకాలువలు ఉండింటే ఖర్చు తగ్గేది. ఎకరా పంటను తడిపేందుకు దాదాపు ఎనిమిది గంటల సమయం పడుతుంది. ముడు ఎరకాలకు రూ.30 వేల దాక ఖర్చు వస్తుంది. -మురళి, రైతు, దేవనకొండ.